సాగునీరు అందించడమే ప్రథమ కర్తవ్యం

మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు రాంప్రసాద్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులకు సాగునీరు అందించడమే ప్రథమ కర్తవ్యమని మాజీ పిఏసీఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని మర్రిపాడు గ్రామంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, మండలంలోని శివారు ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు తమ వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ విషయమై మంత్రి అచ్చెన్నాయుడుతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలో రహదారులు, చెరువులు అభివృద్ధి, తాగునీరు సరఫరా, ఆర్టీసీ వ్యవస్థ పై దృష్టి సారించాలని ఆయన కోరారు. వంశధార కాలువ పై షట్టర్లను ఏర్పాటు చేయాలని అధికారులను కోరినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

అక్షర తూటాలతో ప్రజలపక్షాన విశాలాంధ్ర పోరాటం

జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అక్షరమే ఆయుధంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి అక్షర తూట లతో ప్రజల పక్ష పోరాడే పత్రిక విశాలాంధ్ర అని జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కె. చెన్నకేశవ రావు అన్నారు. విశాలాంధ్ర 72వ వార్షికోత్సవాన్ని స్థానిక సమాచార, పౌర సంబంధాల కార్యాలయం వద్ద శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నకేశవ రావు మాట్లాడుతూ ప్రస్తుత పత్రికల్లో అతి పురాతన పత్రిక విశాలాంధ్ర అని, నా చిన్నతనంలో నేను చదివిన పత్రిక కూడా విశాలాంధ్ర నే అన్నారు. కమ్యూనిస్టు భావజాలంతో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్తలు ప్రచురించి ఆ సమస్యల పరిష్కారానికి వారధిగా విశాలాంధ్ర నిలుస్తుంది అన్నారు. విశాలాంధ్రలో పనిచేసిన ఎందరో ప్రముఖ పత్రికల్లో వివిధ ఉన్నత హెూదాల్లో పనిచేశారని గుర్తు చేశారు. జర్నలిజం విలువలను కాపాడుతూ నేటికీ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసమే విశాలాంధ్ర పనిచేస్తుందని, ఆర్థిక సంక్షోభాలు వచ్చినప్పటికీ లాభాపేక్ష చూడకుండా నిత్యం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజలకు చేరువ అవుతుంది అన్నారు. విశాలాంధ్ర పబ్లిక్ సింగ్ హౌస్ ద్వారా వెలువడే పలు పుస్తకాలతో ఎంతో జ్ఞానం లభిస్తుందని విశాలాంధ్ర అంటేనే జ్ఞాన కేంద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో గర్వకారణంగా ఉందని, విశాలాంధ్ర సిబ్బంది, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సంబంధాల అధికారి బాలమాన్ సింగ్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్. ఈశ్వరరావు, సామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వి. మల్లేశ్వరరావు, విశాలాంధ్ర బ్యూరో సనపల రమేష్, సామ్నా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిరిగిరి నవచైతన్య, చౌదరి సత్యనారాయణ, కనకలరామారావు, సింగూరు శ్రీనివాసరావు, డివిజనల్ పి ఆర్వో నత్తల రాజు, ఏవీఎస్ బి. మురళీ మోహన్, వీఆర్వో ఎస్వి సత్యప్రసాద్, ఫోటో గ్రాఫర్ రాజు, విశాలాంధ్ర విలేకరులు పెడాడ హేమ సుందర్, బమ్మిడి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కేక్‌కట్ చేస్తున్న డీపీఆర్ తదితరులు

రవికుమార్ ను కలిసిన కేంద్రమంత్రి

విశాలాంధ్ర-ఆముదాలవలస: ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ ను కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు విజయవాడ లోని తన నివాసంలో శనివారం కలి శారు. కొలువుదీరిన 16వ శాసనసభ సమావేశాలు ముగి సిన తరువాత విజయవాడ విచ్చేసిన కేంద్రమంత్రి కేశినేని చిన్ని తో కలిసి రవికుమార్ ఇంటికి చేరుకున్నారు. తన గెలుపులో కృషి చేసిన రవికు మార్ కు అభినందన తెలిపారు. అలాగే ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఆయనను కలిసి అభి నందించారు. ఈ పరిణామాలు ఇటీ వల పదవుల పందారం లో జరిగిన విశ్లేషణాత్మక అంశాలను బట్టి కేంద్ర మంత్రి రవికుమార్ ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా వాసులు మర్యాదపూర్వకంగా కలు సుకున్నప్పటికీ నీటిజెన్లు మాత్రం ఓదార్పు యాత్ర చేయనని ట్రోల్ చేస్తున్నారు. ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఆముద లవలస నియోజకవర్గానికి మొదటి సారిగా వస్తున్న రవికుమార్ కు స్వాగ తం పలికేందుకు అభిమానులు వేలసంఖ్యలో పాల్గొనాలని ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు.

నీట్ ను రద్దు చేయాలి

రీసెర్చ్ స్కాలర్ సంతోష్‌కుమార్

విశాలాంధ్ర-పలాస: ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా మెడికల్ కళాశాలలో ప్రవేశంకై నిర్వహించే 'నీట్' పరీక్ష విశ్వసనీయతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఈ ఏడాది నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీక్ అయిందని వార్త దేశవ్యాప్తంగా సుమారు 24 లక్షలమంది విద్యార్థు కు మనోవేదన మిగిల్చిందని తక్షణమే నీట్ ను రద్దు చేయాలని రీసెర్చ్ స్కాలర్ దమ్మిడి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కాశీబుగ్గలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలు నుండి తమ పిల్లలను పట్టణాలకు పంపించి కోచింగ్ ఇప్పించిన తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమని అన్నారు. 2017 నుండి కేంద్ర విద్యా శాఖ పరిధిలోగల ఎన్టీఏ ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షలు రోజురోజుకు విశ్వసనీ యతను కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రంలోనే నీట్ పరీక్ష ల్లో ఎక్కువగా అవినీతి జరిగిందని ఆరోపిం చారు. ఇందుకు ఆ రాష్ట్రాల్లో రాసి న విద్యార్థులకు మాత్రమే మొదటిర్యాంకు రావడం సాక్షాలని అన్నారు. సాక్షాత్తు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కేవలం రెండు చోట్ల మాత్రమే అక్రమాలు జరిగాయని అంగీకరిం చడం గమనార్హమని అన్నారు. పేపర్ లీక్ అయి నడి బజార్లో నీట్ పేపర్ చేతులు మారినట్లు ఒక్కో పేపర్ ను 30 లక్షలకు అమ్ముకున్నట్లు ప్రచారం జరుగుతుందని దీనిపై దర్యాప్తు చేయాలని కోరారు. ఒకపక్క నీట్ పేపర్ లీకేజ్ పై గొడవ జరుగుతుండగానే మరోవైపు యుజిసి నెట్ నిర్వహించే నెట్ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు బయటపడడంతో ఒక్కరోజు వ్యవధి లోనే నెట్ పరీక్షను యుజిసి రద్దు చేసిందన్నారు. నీట్ విషయంలో ఇటువంటి నిర్ణయం ఎన్డీఏ ప్రభుత్వం ఎందుకు తీసుకోవటం లేదోనని సంతోష్ ప్రశ్నించారు. నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ పకడ్బందీగా నిర్వహించాలని తల్లిదండ్రులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

=- డయేరియా ప్రబలకుండా ముందస్తు చర్యలు

- కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక దృష్టి సారించి, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా నో డయేరియా పట్ల ముందస్తు చర్యలు చేపట్టి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు విభాగల అధికారులు చేపడుతున్న సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యల గురించి సమీక్ష నిర్వహించారు. కార్యాచరణ పై దిశా నిర్దేశం చేశారు. డి.పి.ఎం.ఓ సహచర అధికారులతో సమన్వయంతో విధులు నిర్వహించాలని ప్రతీ అంశానికి సంబంధించిన డేటా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. స్కూల్ హెల్త్ కార్యక్రమం చేపడుతున్న పనులు, జిల్లా మాస్ మీడియా అధికారి నిర్వహించే పనులపై ఆరాతీశారు. జిల్లాలో స్కానింగ్ సెంటర్లు పనితీరు మాస్ మీడియా అధికారి వివరించారు. స్కాన్ సెంటర్ మోనేటరింగ్, హేండ్ క్లినింగ్ అంశాలపై హెల్త్ ఎడ్యుకేటర్స్ చేపడుతున్న పనులపై జిల్లాలో ప్రసవాల ఎన్ని జరుగుతున్నాయి అందులో సాధారణ, శస్త్ర చికిత్స ప్రసవాలపై వివరణ కోరగా డి.ఎం.అండ్.హెచ్.ఓ వివరించారు. అలాగే డయేరియా నివారణకు చేపడుతున్న పనులపై జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా బి.మీనాక్షి మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో స్టాప్ డయేరియా నిర్వహించడం జరుగుతుందన్నారు. లైన్ డిపార్ట్మెంట్ సిబ్బందితో సమన్వయం చేసుకొని అంగన్వాడీలకు, ప్రతీ ఇంటిని సందర్శించి డేటా తీసుకోని, డయేరియా అరికట్టేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆశాడే రోజున అన్ని అంశాలపై శిక్షణా ఇవ్వాలని, చేతులు, పరిసరాలు శుభ్రపరచుకోవడంపై ఆశాలు, ప్రజలకు అవగాహనా కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటికి సంబంధించి పైప్ లైన్ లో ఎటువంటి సమస్యలు ఉన్న ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సరిచేసిన అనంతరం అలాగే పంచాయితీ శాఖ పరిశీలించి క్లోరినేషన్ అనంతరం చేసిన అనంతరం మరోసారి త్రాగునీటి పరీక్షించాలన్నారు. డయేరియా కేస్ గుర్తించిన వెంటనే మొదట చేపట్టవలసిన పనులలో భాగంగా జిల్లా కలెక్టర్ వారికి సమాచారం అందించాలన్నారు. అనంతరం సంబంధిత ఫుడ్ ఇన్స్పెక్టర్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులకు సమాచారం చేర వేసి సత్వరచర్యలు చేపట్టేలా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి.మీనాక్షి, డి.ఐ.ఓ ఐ. రాజేశ్వరి, ఉప వైద్య ఆరోగ్య అధికారి ఎం ప్రసాద్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శాంతిశ్రీ, ఎపిడిమిలోజిల్ డా పి.సుజాత, డిపిఎంఓ డా. జి.వి.లక్ష్మి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.ప్రకాష్ రావు, డిఎంఓ సత్యనారాయణ, ఆర్. బి ఎస్ కె కోఆర్డినేటర్ సి.పి శ్రీదేవి, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, ఎస్.ఓ రామ్ నాగేశ్వరరావు, డి.పి.హెచ్.ఎన్.ఓ శైలజా మాధవ్, డిస్ట్రిక్ట్ బ్లడ్ కంట్రోల్ ఆఫీసర్ డా. త్రినాధ రావు తదితరులు పాల్గొన్నారు.

12న పేద కళాకారులకు నిత్యవసరకులు పంపిణీ

కళాకారుల సంఘ జిల్లా అధ్యక్షులు మిమిక్రీ శివ, అధికార ప్రతినిధి కూన అనీల్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: నిరుపేదలైన కళాకారులకు జూలై నెల 12న బాలసుబ్రమణ్యం స్వర నిరాజనం కార్యక్రమం నిర్వహించి సుమారు 150 మంది కళాకారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని కళాకారుల సంఘ జిల్లా అధ్యక్షులు మిమిక్రీ శివ, అధికార ప్రతినిధి కూన అనిల్ తెలిపారు. అంబేద్కర్ ఆడిటోరియంలో శనివారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. పేద కళాకారులను ఆదుకోవాలని లక్ష్యంతోనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గత మూడు నెలలుగా కార్యక్రమాలు లేకపోవడంతో కళాకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వేరే పనులకు వెళ్ళలేక ఆర్థిక ఇబ్బందులతో కళాకారులు సతమతం అవుతున్నారని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. అధికార ప్రతినిధి కూన అనిల్ మాట్లాడుతూ సంఘం ఏర్పడిన గత ఐదేళ్లుగా అనేక కార్యక్రమాల నిర్వహించి వృద్ధ, పేద కళాకారులను ఆదుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు స్వప్న శ్రీను, కార్యదర్శి దాము, గౌరవ అధ్యక్షులు సింహాద్రి శ్రీను, సహాయ కార్యదర్శి మార్గదర్శి శ్రీను, వ్యవస్థాపక అధ్యక్షులు అరవింద్, కోశాధికారి భానుమతి, కోఆర్డినేటర్లు బొడ్డేపల్లి రాము, గండ్రెటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న ఎన్టీఆర్ పార్క్



విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆముదాలవలస ప్రధాన ద్వారం వద్ద ఉన్న ఎన్టీఆర్ పార్కు ఎట్ట కాలానికి ముస్తబ్ అవుతుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి విజయం సాధించి ప్రభుత్వంఏర్పాటు చేసింది. ఆముదాలవలస ఎమ్మెల్యే గా కూన రవికుమార్ విజయం సా ధించి ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభ కొలువుదీరిన సమయంలో ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారిగా ఆముదాలవలస వస్తున్న నేపథ్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల రానున్నారు. ఐదేళ్లుగా నిరా ధారణకు గురైన ఎన్టీఆర్ పార్క్ ఎట్ట కేలకు ముస్తబ్ అవుతుంది. తెలుగు దేశం పార్టీ నాయకులు దగ్గరుండి పనులు జరిపిస్తున్నారు. విగ్రహాన్ని ముస్తాబు చేయడంతో పాటు పార్కు కు పసుపు రంగు కూస్తున్నారు. ఆముదాలవలస ముఖ ద్వారం వద్ద ఈ విగ్రహం ఉన్న పార్కు గతంలో ప్రాధాన్యత సంతరించుకుంది. తిరిగి ఐదేళ్ల తర్వాత ఎన్టీఆర్ పార్క్ కి కొత్త ప్రాధాన్యత సంతరించుకున్నది.

మత్తు పదార్థాల స్వీకరణ నేరం

- ఎస్.ఈ.బి. ఎస్ఐ గణేష్

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మత్తు పదార్థాల స్వీకరణ నేరమని టెక్కలి ఎస్.ఈ.బీ ఎస్ఐ గణేష్ అన్నారు. శనివారం మెళియాపుట్టి మండల కేంద్రంలోని స్థానిక దుక్క రాజన్నరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చెడు వ్యసనాల వలన కలిగే నష్టాలుపై జరిగిన సదస్సులో భాగంగా పరివర్తన-అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గణేష్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకమన్నారు. గ్రామాల్లో అధికంగా నాటుసారా తయారీ, విక్రయాలు జరుగుతున్నాయని తద్వారా చాలా మంది సేవించి చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కళాశాల సిబ్బంది, ఎస్.ఈ.బీ సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

టిడిపి లోకొచ్చిన లోతుగెడ్డకు పార్టీలో సముచిత స్థానం దక్కేనా?

ఎంఎల్ఏ మామిడి విజయానికి కృషి చేసిన నేత

విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరు వైస్ ఎంపీపీ, టీడీపీ నాయకులు లోతుగెడ్డ తులసి వరప్రసాద్ రావు ఎన్నికల కు కొద్ది రోజులముందు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పాతపట్నం నియోజిక వర్గం టీడీపీ.అభ్యర్థి మామిడి గోవిందరావు విజయానికి గట్టిగా కృషి చేసారు. కాస్తా గతంలోకి వెళ్తే వైస్ ఎంపీపీ లోతుగెడ్డ వైసిపి పార్టీలో చురుకైన నాయకుడుగా ఉండి 2019 ఎన్నికల్లో ఇక్కడ వైసిపి అభ్యర్థి రెడ్డి శాంతి విజయానికి పని చేశారు. తరువాత మారిన రాజకీయ పరిణామాల్లో నియోజకవర్గంలో మంచి పరిచయాలతోపాటు విద్యాధికులు, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వైస్ ఎంపీ.పి లోతుగెడ్డ 2024 ఎన్నికల్లో వైసిపి టికెట్ ఆశించి గత ఏం.ఎల్.ఏ. రెడ్డి శాంతికి విరోధిగా మారి, ఇక వైసిపిలో ఉండకూడదు అన్న నిర్ణయానికి వచ్చి తాజా ఎన్నికలకు ముందు టీడీపీ లోకి చేరి ఆ పార్టీ అభ్యర్థి మామిడి. గోవిందరావు విజయానికి ముఖ్య భూమిక వహించారు. కాగా కొత్తూరు తో పాటు పాతపట్నం నియోజికవర్గంలో మంచి ఫాలోయింగ్ ఉన్న వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వర ప్రసాద్‌రావుకు జిల్లా, రాష్ట్ర టీడీపీ కమిటీల నియామకల్లో ప్రాధాన్యతను పార్టీ పెద్దలు ఇస్తారన్న గట్టి నమ్మకంతో ఆయన అనుచరులున్నారు. మరి వారి నమ్మకం ఎంత వరకు నెరవేరుతుంది? వేచి చూడాలి

కింజరాపు కుటుంబ సభ్యులను కలిసిన తాళ్లవలస టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: రాష్ట్ర, కేంద్ర మంత్రులుగా కేంద్ర మంత్రులుగా కింజరాపు అచ్చంనాయుడు, కింజరాపు రామ్మోహన్ నాయుడు ఘన విజయం సాధించడం, మంత్రులు పదవులు రావడంతో సంతబొమ్మాళి మండలం తాళ్లవలస పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం కింజరపు కుటుంబ సభ్యులైన హరి వరప్రసాద్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసు నాయుడు లను కలిసి కలిశారు. ఈ మేరకు వారి ఇరువురికి తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రగడ గోపాల్ ఆధ్వర్యంలో సాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

ఆర్డీవో భరత్‌నాయిక్

విశాలాంధ్ర-పలాస: రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని, సమయ పాలన పాటించాలని, పలాస ఆర్డీవో భరత్‌నాయిక్ అధికారులకు ఆదేశించారు. శనివారం పలాస ఆర్డీవో కార్యాలయంలో పలాస డివిజన్ పరిధిలో ఉన్న సివిల్ సప్లయి డిప్యూటీ తహశీల్దార్లు, ఎం.ఎల్.ఎస్. పాయింట్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 15వ తేదీ నాటికి రేషన్ సరుకులు పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలన్నారు. రేషన్ సరుకులకు రికార్డులకు మొబైల్ రేషన్ వాహనాలు మధ్య తేడాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా రేషన్ సరుకుల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠినంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఎం.ఎల్.ఎస్ పాయింట్‌ల వద్ద కూడా పూర్తిస్థాయిలో సరుకుల వివరాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. సివిల్ సప్లయి డిప్యూటీ తహశీల్దార్లు, ఎం.ఎల్.ఎస్ పాయింట్ అధికారులు సమన్వయం చేసుకొని రేషన్ డిపో డీలర్లకు సరుకులు అందించాలన్నారు. సమావేశంలో డి.టిలు రవికుమార్, శ్రావన్, గిరిలు పాల్గొన్నారు.

కక్షసాధింపు లేవంటునే విధ్వంసం

మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కక్షసాధింపు పాలన ఉండదంటునే విధ్వంసాలకు తెర లేపిందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శనివారం ప్రగతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. రాజకీయంలో గెలుపు ఒటములు సహజమని, గెలిచి ప్రభుత్వం ఇంతటి బరి తెగింపునకు పాల్పడడం ఎక్కడా చూడలేదన్నారు. ప్రతి పక్షం ఉండకూడదని, అ పార్టీ నాయకులు ఉండకూదని, పార్టీకి చెందిన భవనాలు కూలగొట్టాలని దుర్మర్గపు నిర్ణయాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి పరిశీలిస్తే రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కూడా జరిగిన హింస కాండ ప్రభుత్వ ఉద్దేశాలను చూపుతున్నాయన్నారు. హత్యల దగ్గర నుంచి అమానుషంగా దాడులు చేయడం, ఆస్తులకు నష్టం చేయడం, సచివాలయ, ఆర్.బి.కె , విలేజీ క్లీనిక్ వంటి వాటిని ధ్వంసాలకు పాల్పడడం చూస్తున్నామన్నారు. చివరకు మా పార్టీ కార్యాలయం కూడా ధ్వంసం చేస్తున్నారు. రాష్ట్రంలో అసలు రాజ్యాంగం ఉందా.. చట్టం పని చేస్తుందా.. వ్యవస్థలు ఉన్నాయా.. అనే సందేహాలు ప్రతి ఒక్కరిలో కలుగుతున్నాయన్నారు. అటవీ రాజ్యాలు, నియంతలు, మానవత్వం లేని నాయకుల గురించి చరిత్రలో చదువుకున్నామని, ఇప్పుడు చంద్రబాబునాయుడు పాలన ద్వారా కల్లారా చూస్తున్నామన్నారు. ప్రమాణస్వీకారం చేసి 10రోజులు కాకముందే రాష్ట్రంలో భయానీక పరిస్థితులు చూస్తుంటే రాబోయే ఐదేళ్లల్లో రాష్ట్రంలో పాలన ఎలా ఉండనుందో స్పష్టమవుతుందన్నారు. కక్షలు లేవంటునే వారి మాటలు తేనెపూసిన మాటలు అడుతూ పాల్పడుతున్న విధ్వంసాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. స్వీకరు స్థానంలో పెట్టిన అయ్యన్నపాత్రుడు ఇటీవల మాట్లాడుతున్న మాటల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్ ఓడిపోయాడని, చావలేదని, చచ్చే వరకు కొట్టాలని అంటూ అడిన మాటలు వీడియోలు, టి.విల ద్వారా అందరు చూశారని, అటువంటి స్వీకరు అసెంబ్లీల్లో తమ పార్టీ నాయకులకు గొంతు విప్పే అవకాశం ఇస్తారన్నది అసాధ్యమని భావించాలన్నారు. ఎక్కడైతే కూల్చివేత మొదలుపెట్టారో అక్కడ పున:నిర్మాణం కూడా మొదలవుతుందని, ఎక్కడ వినాశనం మొదలవుతుందో అక్కడ పున:సృష్టి మొదలవుతుందని అన్నారు. గతంలో ఇందిరాగాంధీకి 10శాతం తక్కువుగా ఓట్లు వస్తే ప్రతిపక్ష హెూదా లేకపోయినా విపక్ష హెూదా ఇచ్చారని గుర్తు చేసుకోవాలన్నారు. 12వ తేదీ ప్రమాణస్వీకారం చేసిన తరువాత ఇప్పటికి దిశ నిర్ధేశం లేదని, జీతాలివ్వడానికి అప్పుల కోసం వంపించారని, ఇది ఆర్థిక విధ్వంసం కాదా.. మేధావులు ఆలోచించాలన్నారు. దీనికి కూటమి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని, దీనిపై మేధావులంతా కలిసి ఏకగొంతుకుగా కలిసి రావాలని కోరారు.

మెలియపుట్టి కేంద్రంగా ఐటిడిఏ మంజూరు చేయాలి

- ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు వాబ యోగి

- నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లతో ఉద్యోగుల చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రాష్ట్రంలో కూటమీగా గెలిచిపొందిన కొత్త ప్రభుత్వనికి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి అభినందనలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజనలో సిక్కోలు ఆదివాసీలు ఐటిడిఏ కోల్పోయారన్నారు. సిక్కోలు జిల్లాకు ఐటీడీఏ లేకపోవడం వల్ల జిల్లా ఆదివాసీలకు తల లేని మొండెంలా ఆదివాసీలం మిగిలామని ఆవేదన చెందారు. జిల్లాల విభజన జరిగిన నుండి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లాలో మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలని అనేక ఉద్యమాలు చేశామన్నరు. ఆనాటి ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలని తీర్మానం చేసిందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని ప్రకటించిందన్నారు. ఎన్నికల ప్రచారంలో వలాస పాతపట్నం బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా సిక్కోలు జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సత్వరమే మెళియాపుట్టి కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు లు కృషి చేయాలని వాబ యోగి కోరారు. మన జిల్లాకు అచ్చెన్నాయుడు మంత్రిగా ఉండడం శ్రీకాకుళం పార్లమెంట్ స్థానాన్ని గెలుపొందిన రామ్మోహన్ నాయుడు కేంద్ర క్యాబినెట్ లో ఉండడం సిక్కోలు జిల్లాకే గర్వకారణం వారి ఇరువురుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆదివాసి సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. ఐటీడీఏ లేని జిల్లా ఆదివాసీలకు తీరని అన్యాయం జరిగిందని శ్రీకాకుళానికి నూతన ఐటీడీఏ ఏర్పాటు చేస్తే చరిత్రలో నిలిచిపోతారని వాబ యోగి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో వేల సంఖ్యలో డి.ఎల్.ఎస్‌సీ (డిస్టిక్ లెవెల్ స్కూటీని కమిటీ) పెండింగ్ లో ఉన్న నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లు పొంది ఉద్యోగాలు చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, శ్రీకాకుళం జిల్లాలో బెంతు ఒరియా లేరని ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు జిల్లా కలెక్టర్ నివేదిక అందజేశారు. ఇప్పటికైనా ఈ రాజకీయ పార్టీలు, ఈ ప్రభుత్వాలు మిగతా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చకుండా ఆదివాసుల అస్తిత్వం కాపాడండి వాబ.యోగి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెజ్జి.కృష్ణ, సరుబుజ్జిలి మండల అధ్యక్షులు సవర.శోభన్,శ్రీకాకుళం జిల్లా కార్యవర్గ సభ్యులు పాపారావు, జన్ని.మోహన్, కే.హరీష్,స్. జోగారావు, పి.ప్రకాష్ పాల్గొన్నారు.

మత్స్యకారులకు డీజిల్ వలలో తెప్పలు అందజేయాలి

జిల్లా మత్స్యకారసంఘం ఉపాధ్యక్షులు ధనరాజు

విశాలాంధ్ర-సంతబొమ్మాలి: సంతబొమ్మాలి మండలం మరువాడ, లక్కివలస, ఎం సున్నాపల్లి గ్రామాల్లో గల మత్స్యకారులకు ప్రభుత్వం వరంగా సబ్సిడీతో కూడిన వలలు తెప్పలు డీజిల్ అందించాలని జిల్లా మత్స్యకారు సంఘం ఉపాధ్యక్షుడు అన్నారు. ఈ మేరకు టెక్కలి ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ ధర్మారావు పాత్రో కు వినతి పత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో మత్యకారులకు రావలసిన వలలు తెప్పలు వంటి పథకాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం మీ పరిధిలో ఉన్న మత్స్యకారు గ్రామాలకు డీజీలు మంజూరు చేయకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయనతో పాటు లక్కివలస పంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీరంగం రాజులు, మత్యకార సంఘం నాయకులు మోస శ్రీరాములు ఉన్నారు.

డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం



విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ బీకాం మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమ య్యాయని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ ఎస్ ఎస్ స్వామి తెలిపారు. కళాశా లలో బీకాం కంప్యూటర్స్, బి ఎ హి స్టరీ (మేజర్) బిఏ రాజనీతి శాస్త్రం (మేజర్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని అర్హత కల విద్యార్థులు కళాశాలను సంప్రదించి ప్రవేశాలు పొందాలని వివరించారు. అనుభవ జ్ఞులైన అధ్యాపకులు, విశాలమైన ఆట స్థలం, విద్యార్థులకు లైబ్రరీ సదుపాయం ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు తక్షణమే కళాశాల పని వేళ లలో సంప్రదించా లని కోరారు.

ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట: లక్ష్మీనర్సుపేటగ్రామంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు కస్తూరిబా పాఠశాలల్లో అంతర్జాతీయ యోగ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు లయన్ డా॥ఎం.కె మిశ్రో,కెజిబివి ఎస్.ఓ ఎం.వి అంబికా మాట్లాడుతూ యోగా ప్రాధాన్యం గూర్చి వివరించారు.ఈకార్యక్రమంలో పిఇటి స్వాతి,టీచర్లు ఉపేంద్ర, స్వర్ణలత, లక్ష్మి, సునీత, సాధన, భవాని, సాయిబాల, మాలతి, అరుణ విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఉపాధ్యాయుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదంతో పుట్టినరోజు జరుపుకుంటున్న సంతబొమ్మాలి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కొంకేన నరసింహామూర్తి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. తన పుట్టినరోజు ఇంత మంచి కార్యక్రమం చెయ్యడం నాకు ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రస్తుత వాతావరణం వేడిని తట్టుకుని చల్లబరిచి వర్షాలు రాకకు మన ప్రయత్నం చేయాలని సూచించారు.